విడిప్రతి ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ | మార్చి 2వ తేది 1936 సోమవారము | అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౦ { తూపుబజారు, హైదరాబాదు - దక్కన్. శా. శ. ౧౮౫౭ శ్రీ యువ సం॥ ఫాల్గుణ శు॥ ౧౦ సోమవారము. ఫస్లీ ౧౩౪౫ { సంచిక ౧౮

స్త్రీలు భోగయంత్రములే

వ్యాసకర్త

భావకవి రామమూర్తి పంతులుగారు

మానవులలో వివాహము

ద్రవ్యప్రధానము:

జంతువులలో వివాహము

కామవీర్యప్రధానము

ఎన్ని శృంగారనీతులు చెప్పినను, మానవజాతులన్నింటిలో (ఏవో కొన్ని ప్రశంసనీయోదాహరణములు తప్ప) ద్రవ్యమందు పురుషునికే వివాహము. లక్షాధిపతియైనవాడు షష్టిపూర్తియైన తర్వాత పదునాల్గేండ్ల వివాహమాడవచ్చును. అనేక సందర్భములలో రూపరేఖాదులచే మోసపోయి కన్యలనిచ్చి పెండ్లిచేసిన తర్వాత పురుషుడు పెంటివాడైన, లేక అల్పవీర్యుడైన ఆ స్త్రీని సంభోగమందు తృప్తిపరచజాలకున్న నాతనికి గాని స్త్రీకి గత్యంతరము లేదు! జంతువులలో జవసత్వములు కలిగి, సమయుక్త వయస్సు కల పోతులే పెంటివాటిని పొందుట సహజసంపాదించుకొనును. తుదకు ఆవులు, గుర్రములు, కలయజమానులు పాటిస్తే చేతగానట్టి, లోగసేవితమైనట్టి, గిటకబారినట్టి ఎద్దులను, గుర్రములను లెక్కనీయరు గదా! తమ విషయములో నాడి తెలివితేటలనుపయోగించుకొనరాదా! హిట్లరుకున్న తెలివి అందరికుండరాదా?

పెండ్లికి మొదటికోరిక కామశాంతి

రెండవ కోరిక సంతానేచ్ఛ

మనువుకొన్నవారు వివాహము సంతానము కొరకే యందురు కాని కామశాంతికని యెన్నటికి బయటపెట్టనందుకైకలబడుకొనివారు. సంతానేచ్ఛయే ప్రధానమైన, కామశాస్త్రములతో, "సెక్సు" (Sex) గ్రంథాలతో, అందలి "వాత్స్యాయనబంధనాదుల"తో నేమియవసరము? పిల్లలకనవట్టి భార్యల నేల వదలివేయరు? లేక నియోగపద్ధతి చేతనో, యేయితర విధానము చేతనో సంతానమునకు ఏలఅనుకూలురుగా నుండరు? ప్రపంచమందలి సక్రమాక్రమ వ్యభిచారములు సంతానోత్పత్తి కేనా? సక్రమముగా వేశ్యల, వితంతువుల, షండభార్యల వ్యభిచారము. అక్రమముగా వృద్ధాదన్యుల భార్యల బలాత్కారము, మోసముచే వ్యభిచారము మున్నగునవని వాయవశ్యపోయును. యయాతి వంటివారికేలోకమున్నను ఉపయోగము. విశ్వామిత్రుడు, వ్రతము చెడినా సుఖముదక్కెనన్నట్లు, భోగప్రధానుడై మేనకతో వ్యభిచరించగా, పుట్టినశకుంతలను చేతబెట్టగా, విసిరివైచి మూతి ముప్పుకొని, ముక్కుమూసి కొనవలసిన యవసరమేమొచ్చెను? "కతక భరద్వాజో వ్యతిక్రమ భార్యాజగ్మతు:" కతకుముని భరద్వాజముని తమ పెండ్లాలను అదిలీఅదలీ చేసికొనుట సంతానకేనా? మూడుకండ్ల వీచ్చగాడు మొదలు కొని మూడుకోళ్ల ఘటికురరకు కామేచ్ఛయే ప్రధానమని నిశ్చయమగుచున్నది. తమసంపాదన మును నితరులకిచ్చుట కిష్టపడక వరులు సంతానము కోరుచున్నారు.

స్త్రీ దాసీమాత్రమేకాదు,

భోగ్యవస్తువుకూడ

స్త్రీకి సమాజములోని స్థానము దాసీత్వము నిరూపించినదాను చేయిచేయి కలిపికొనవేసికొ నిపోవు దంపతులలోకూడ స్త్రీసదా పురుషుని పై యాధారపడినట్టిదే. స్త్రీ స్వాతంత్ర్యమును ఢంకాకొట్టి ప్రకటించిన జర్మనీలో స్త్రీని మరల వంటయింటిలో పడవేసినారు. జర్మనీస్త్రీలను "ఆర్యేతరుల" పెండ్లాడనీయరు నరులకు విలువగల వస్తువులవైపే. ఎంతప్రీతియో అంత గోప్యము. అందుకొరకేమువగాపోలు, కొన్ని జాతులవారు తమ స్త్రీలను పర్దాలో భద్రపరచి యుంచియుంచినారు. స్త్రీలకంత సామర్థ్యముండిన తమపురుషులను పర్దాలో పెట్టియుంచిన ప్రపంచ "ఘోష" యుట్లుండెడిదో! గుర్రము, కుక్క, పొమ్మలు నరులవెట్లు ప్రీతియో స్త్రీలు నట్లేఅని ప్రాచీనములో అనేక దేశములందు — ఆధునికములో అందందు — స్పష్టీకరింపబడినది. ఈజిప్టులో పురుషునిపముల వెంట అభరణాదులను, స్త్రీలను పూడ్చిపెట్టుచుండిరట. కొన్ని నీగ్రోజాతులలో నిన్నమొన్నటివరకట్లే యుండెనట. ప్రాచీనములో యుద్ధములో నోడిన దేశమందలి స్త్రీలను బానిసలనుగా గొనిపోయి అమ్ముచుండెడివారు. స్త్రీల యంగసౌష్ఠవము, సౌందర్యము, వయస్సునుబట్టి "గిరాకీ" యుండెడిది. మహమ్మద్ బిన్ ఖాసిం సింధులోని మంచిమంచి పదుమల్ల తనయేలికకు నజరానాగా పంపెనట. రోములో ఆడుబానిసల [ఆడపాపల] వ్యాపారము జోరుగా జరుగుచుండెనట! ఇప్పటికిని స్త్రీలవ్యాపారము (White slave traffic) రహస్యముగా నెందరిదు జరుగుచున్నది.

స్త్రీకి పునర్వివాహమును నిషేధించిన హిందూద్విజాలలో, పురుషులు, తమభార్యలుచనిపోయినవెంటనే శ్రాద్ధకర్మలు గాక పూర్వమునుండియే రెండవభార్యకై అన్వేషణము చేయుదురు. గుర్రములకొనినప్పుడు పళ్లను పరీక్షించినట్లు, స్త్రీలనుపరీక్షింతురుకాని స్త్రీలకు పురుషుల నవిధముగా పరీక్షించుటకు హక్కులేదు. మిట్ట పండ్లదాసరికైనా, గూనిచాకలికైనా రంబను తలదన్నే పెండ్లాము కావలెను భార్యలనుహింసించుభర్తలను జూతుముగాని భర్తలనులేన్ను భార్యలకంటకొగనాలతో నెదకులాడవలసి యుండును.

వివాహము అనగా ఎత్తుకొనిపోవుట, పాణిగ్రహణము అనగా చెయిబట్టి (లాగుట), పరిణయము, ఉద్వాహముఅనగా ఎత్తుకపోవుటఅని యర్థము. ఈపదములలో మగవాని జబర్దస్తీ చరిత్రమిమిడియున్నది. హిందువులుకనిపెట్టిన సహాగమనాచారముకూడ స్త్రీయొక భోగ్యవస్తువే (chattel of pleasure) అనిసూచించుచున్నది. తనభర్త చనిపోయిన మ్మట స్త్రీబ్రతుకనోలక తానేసంతోషములో మగనిచితిపై పడిభస్మమగుచుండెనని చెప్పుట మిథ్యాప్రలాపము. ప్రేమలోనిట్టిశక్తియున్నది నిజమేకాని ఆదికేవలము హిందూద్విజ స్త్రీల ప్రత్యేకధనముకాదు ప్రేమ పురుషునకును వర్తించును కాని యేయింతను భార్యచితిపైని సహగమనమవర్తుగవినలేదు (పూర్వమీ సదాచారమను కూడ నుండెనని కొందరి పరిశోధనల యభిప్రాయము) పక్షిజాతులలో కొన్నిపక్షులలోని మరణాంత ప్రేమనుగురించి వినుచుందుము. స్త్రీలుభోగ్యవస్తువులు కావున నేత్రంగాగారకవులందరును ఉత్తమకవులని ప్రశంసింపబడిరి.

వివాహము సర్వలోకములలో

సర్వపరిశోధనీయ

విషయమే (Eternal experiment)

ప్రాచీనములో భారతదేశమందు చేసినన్ని వివాహపరిశోధనలు బహుశాఏదేశమందును, ఏకాలమందును చేయలేదనవచ్చును. సంతానమునకై పున్నామనరకమును సృష్టించిరి. స్త్రీని కామధారిణిగాజేసిరి. నియోగమేర్పాటుచేసిరి. క్షేత్రబీజన్యాయముతో వ్యవసాయముతో చేసి క్షేత్రానికే ప్రాధాన్యమిచ్చిరి. ఆవు ఏమందలో కట్టివచ్చినను యజమానికే దానిసంతానము చేరునట్లు స్త్రీసంతానమునుపరిగణించిరి. పన్నెండువిధముల కుమారులను, ఎనిమిదివిధాల "వివాహములను" సంతోషముతో నంగీకరించిరి. క్షేత్రజుడే ఔరసునియనంతరము ఉత్కృష్టుడని నిర్ణయించిరి. దేవరన్యాయమేర్పాటుచేసిరి. శారదండాయని యమునాడు కొడుకులపుట్టించు శక్తిలేనివాడై, తన భార్యను నొక బ్రాహ్మణుని పొందుట కేర్పాటుచేసి, ఆమెకు కొడుకుల పుట్టించుకొనుటకు సెలవిచ్చెను. వ్యుషితాశ్వుడనురాజు చచ్చిపోయిన తర్వాత వానిభార్యకు ఏడుమంది కొడుకులుపుట్టిరి. "తొల్లి స్త్రీలు పురుషుల చేతఅనావృతలయి, స్వాతంత్ర్యవృత్తి నిఖిలప్రాణి సాధారణ ధర్మంబున బహుకాలంబుతప్పక నియతానియతపురుషులయి వర్తించిరి" శ్వేతకేతువు తల్లిని బాటపట్టుకొనిపోవు ఒక వృద్ధబ్రాహ్మణుడు చూచి, కామించి ఆశ్వేతకేతువు నెదుటనే చేయిబట్టిలాగి, సుతభిక్ష వేడి, తనవెంట గొనిపోయి సంసారము పూర్తి చేయుచుండిన, తర్వాతికాలములలో కట్టుదిట్టము లేర్పడెడివో, లేవో యెవరికెరుక "మరియు కిర్యక్యోనులందును. ఉత్తరకురుదేశంబులందును నేదలింటి ధర్మంబే యిప్పుడుం (అనగా భారతకాలములో) బ్రవర్తిల్లుచుండు" "అయంధర్మ స్సనాతనః"

ముసల్మానులలోను కొంచెము గొప్ప వివాహపరిశోధనలు జరిగినవి వారిలో సక్రమాక్రమ వివాహములు రెండును అంగీకరింపబడినవి "ముతా" వివాహము అనునది కలదు. కొంతకాలము ఒక్కదినము గాని, ఒకసంవత్సరము ఏదైన నిర్ణీతకాలమువరకు మెహర్ (కట్నము) ఏర్పాటుచేసుకొని స్త్రీపురుషులు భార్యాభర్తలుగా నుందురు. మతాఅనబడును [ప్రాచ్యము ఈజిప్టులో స్త్రీలను వివాహితురాలవ్వుకు ఒక సంవత్సరము ఉమేదువారీభార్య (Probation) వాడుకొనుచుండిరి,] నలుగురు భార్యలవరకు ఒకేతడవ [పురుషుడు] వివాహమాడవచ్చును.

ఈపరిశోధనలే యిప్పుడు యూరోపులో జరుగుచున్నవి. సంచకరము పెండ్లిండ్లు (Test marriages) స్నేహము పెండ్లిండ్లు (Companion) సివిల్ మ్యారేజిలు అనియత వివాహాలు (Nationalisation) యుద్ధవివాహములు తత్ఫలితముగా పుట్టిన భాట్టశిశువులు (War babies) బేహారపెండ్లిండ్లు (Contract), సంతాననిరోధము, వ్యంధ్యాకరణము [Sterilisation] ఘోటక బ్రహ్మచారిసుల్కము (Bachelor tax), నగ్నసంఘములు మున్నగు పరిశోధనలు విశేషముగా పాశ్చాత్య దేశాలలో జరుగుచున్నవి. ఈ చక్ర మిట్లే తిరుగుచుండును.

స్త్రీలజూచిన దేవతలు కూడ ముగ్ధులైరి

రాక్షసులకూడ స్త్రీలే కావలసివచ్చెను.

విష్ణువు మోహినీరూపము దాల్చగా శివుడు వెంటబడి కామించి బలవద్గమనము చేసెను. ఈనాడింతట్టి పనియైయుండిన, ఇంగ్లీషు కోర్టులలో ఏడేండ్ల జెయిలుశిక్ష పొందుచుండెను. ఇంద్రునికి రంభాతిలోత్తమాదులు లేకుండిన స్వర్గ శోభించదు. చచ్చిన సోమయాజులకు ,యుద్ధభటులకు రంభాదులభోగము పొందటే బహుమానము ఈ లోకములో గుళ్లలోని దేవుండ్లకు భోగమువారిసేవ అవసరము. "లంజలులేకుండిన గుడి రంజిల్లదు"

ఈపైవిషయములను బట్టిచూచిన, మరియు వివాహసంబంధములగు పురుష శాసనములను బాగుగా పరిశీలించిన, పురుషుడు స్త్రీని తనప్రత్యేక భోగార్థక్రీడా వస్తువుగాను, తననిత్యకృత్యములకు దాసిగాను, తనకు సంతానమునిచ్చు మిషనుగాను, స్వార్థపరత్వబుద్ధిచేతను తన, పశుబలముచేతను స్త్రీని లోపరచుకొనుటకై వివాహమను ఘోరాచారమును సృష్టిచేసెననిచెప్పవచ్చును. దీనిపరిష్కారము ప్రత్యేక సమస్యలవలయములో వేరుగా వర్ణనీయము.

కాకతీయ యుగము

శ్రీ శేషాద్రి రమణకవులు

నిజాము కాలేజియందలి చర్చాసంఘపు వార్షికోత్సవ సందర్భమునందు మాపాటి వేంకటరమణాచార్యులు కాకతీయయుగము అను విషయమునుగూర్చి యుపన్యసించిరి. నాటిసమావేశమునకు మా. హనుమంతరావు, ప్రిన్సిపాలు టర్నరు, సురుగంటి సీతారామయ్య, మాడపాటి మాణిక్యమ్మ, నరిపల్లి విశ్వనాథశాస్త్రి, ఆ. వీరభద్రరావు, డాక్టరు పి.వి. రామయ్య, మిణుగూరి హనుమంతరావు, బూర్గుల రామకృష్ణరావు, సురవరం ప్రతాపరెడ్డిగారలు ఇంకననేకులు ఆంధ్రప్రముఖులు విచ్చేసిరి. అధ్యక్షులు శ్రీయుత పింగళి వెంకటరామరెడ్డిగారు ఆచార్యులవారిని సభ్యులకు పరిచయపరచినపిమ్మట వారొకగంట కాలమువరకింది సారాంశము నుపన్యసించిరి.

ఆంధ్రదేశమునకు నొకచిన్నపటము వ్రాసి యందుండి నిజాము రాజ్యములోని యాంధ్రదేశమున కొక యావరణరేఖను గీసినచో ఆంధ్రదేశమునందలి ముఖ్యభాగ మీసంస్థానరాజ్యమునకు జెందియున్నట్లు తెలియగలదు. ఈరాజ్యములోని యాంధ్రదేశము మిగుల చరిత్రప్రఖ్యాతిగలది. పౌరాణిక యుగమునకు జెందిన శ్రీరాముడు, నలుడు, భీముడు మున్నగువారి పాదచిహ్నము లీరాజ్యమున జారిత్రిదృష్టికి గోచరించుచున్నవి. చాళుక్యులలో గొందఱీ రాజ్యమున నిల్పినశిల్పములు, నెలకొల్పిన శాసనములు, పాండవకృతులు నేటికిని అందందు గోచరించుచున్నవి. కొలనిలోని విక్రమాదిత్యుని శాసనము శేషలముజాను తెలుగువచనములోనుండి నన్నయ్య వ్యాకరణమునకు పూర్వమిటుగల వాఙ్మయ స్వరూపమును వ్యక్తము చేయుచున్నది. కాకతీయులు ఏకులమువారో నిర్ణయింపజాలము గాని వారు నిక్కమైన యాంధ్రులు. అదృష్టవశమున వారలాంధ్రదేశమునకు రాజులైరి. నాటనుండి ఆంధ్రవ్యక్తిత్వము సర్వాంకషముగా శోభనొందినది. కాకతీయులకు పూర్వ మీదేశమునందలి యాంధ్రభాగము పశ్చిమచాళుక్యులు, రాష్ట్రకూటులు. అవలపశ్చిమచాళుక్యులు పాలించుచుండిరి. అమోఘవర్ష పృథ్వీవల్లభుడు అనుమకొండ రాజ్యమునుగడించి చాళుక్య భీమునకు రాజప్రతినిధిగ నుంచెను. తదనంతరము చాళుక్య హస్తములనుండి ఆంధ్రయోగ్ధ సామ్రాజ్యము కాకతీయుల హస్తమున జేరినది.

ఖాజీపేట దరగాలో నొక శిలాశాసనము మేముకనిపెట్టి, ఎంతయో శ్రమపడి ప్రతినియొనరించితిమి. దానివలన కాకతిపురము పాలించుచేత రాజు, అతని కుమారుడు త్రైలోక్యమల్లునివలన హనుమకొండ రాజ్యమునడసిన ప్రోలరాజు వేతరాజు సరివీకులగుచున్నారు. ఈరెండవ బేతరాజే త్రిభువనమల్ల బిరుదాంకుడు. ఈతనిశాసనములు తెలుగుభాషలో వ్రాయబడినవి రెండుకలవు. కాకతీయులలో స్వతంత్రుడైన ఈ బేతరాజునుండియే ఆంధ్రవ్యక్తిత్వమునకు ప్రాముఖ్యము వచ్చెనని విశ్వసింపవచ్చును. ఇనుగుర్తి గుంటు చెఱువులో రెండవ ప్రోలరాజునాటి తెలుగుశాసనము గోచరించినది. అవల రుద్రదేవునికాలమునుండి సాధారణముగ శిలాశాసనములు కొంత తెలుగునందును, మఱికొంత సంస్కృతమునందును వ్రాయబడుచు వచ్చెను. ఈశాసన సముదాయమును పరిశీలించినచో సందంపు మధురమగు నాంధ్రకవిత గోచరించుచున్నది. కాకతీయుల పూర్వచరిత్రాంశములు గలగూడూరు, మాటేడుశాసనములు పద్యమయములై ప్రాచీనాంధ్ర భాషారూపమును వెల్లడించుచున్నవి. గూడూరుశాసనమున గాకతీయుల గూర్చినచరిత్రాంశములు గలవు. ప్రకృతము నందము అనాటి వాఙ్మయ వికాసము కొలదిగను

శాసనముల జనుపుదము. కాకతిప్రోలరాజు కాలమునాటిదిగ విశ్వసింపదగు గూడూరు శాసనములోని ఒకపద్యము.

"అరుదగు నట్టియొజ్జ నృపు
వంగన కామమసానియాకమే
ల్గరిదని చేతభూవిభును
గాకతివల్లభుజేసివానితా
జరగగి జేత ఎట్టి భువి
బల్లవరాయని యాగిజొచ్చె భా
స్కరనిభ చక్రవర్తి గని
కాకతినిల్పుట కోటిసేయదే"

కరీము నగరము చెంత నగునూరులోని శిలాశాసనము కరీమునగరు కలెక్టరుకచ్చేరిలో జేర్చబడినది. అది కేవల పద్యశాసనము. అందు గంగాధరుడనుమంత్రి వేగిదేశమునుండివచ్చి అనుమకొండజేరి ప్రోలరాజు కాలమునందు నగరపాలకుడుగను (అంతఃపురపాలకుడుకాదు) రుద్రదేవునికాలమున మంత్రిగనుండి పెక్కు ప్రతిష్ఠలు గావించినాడు. తెలుగుకావ్యము కృతినొందినాడు. నేడాకావ్యము అంతరించినది. అందు రుద్రభూపతి ఇట్లువర్ణింపబడెను.

"పరనరపాలమౌళి మణి
శోభితరేఖ లతానితాంతపి
స్ఫీతపదాబ్జ చేసహిత
భూతలనాథ వసూధినీసరో
వరమున ప్రభూత మదవ
ద్వైరదాధిపుచే వినోదభూ
ధరవిశిఖప్రభిన్న విధిత
త్రిదశేంద్రనిశాతహేతిచేన్"

శ్రీ వెన్న రుద్రసేనాని మహావీరుడు. పతనమైన కాకతీయ సామ్రాజ్యమును నిలిపినదిట్టు. ఇతడు రుద్రదేవుని యనంతరము విరోధిహస్తముల పాలుగానీక కాకతీయరాజ్యము నిల్పినాడు గణపతిదేవుని కాలమున మంత్రియైనాడు. ఈతనియనుచరుడు నెలకొల్పిన గోడిశాలగుట్ట శాసనములో నాంధ్రవాఙ్మయ పరిపక్వదశ దెలుపునొక పద్యశాసనము కలదు. చిత్తగింపుడు.

"ప్రతిపక్షక్షితిపాలకుంజర మద
ప్రారంభసంరంభము
ద్ధతబాహావిహితప్రచండ నిశితో
ద్యత్ఖడ్గధారానఖా
హతిభేదించి యఖర్వగర్వబల
శౌర్యస్ఫూర్తి కంఠీరవా
కృతియైసన్నుతవృత్తిదాల్చి వెలసెన్
రేచర్లరుద్రుండిలన్"

శాసనములలో గోచరించునట్టి మధురకవితయత్యుత్కృష్టకము గుర్తింపవీలుపడదు. ఇట్టిదెనాటికవిత వ్రాయు మహాకవుల గ్రంథములు గూడ గోచరింపమి విచారకరము. ప్రోలుని తుదికాలము, రుద్రుని రాజ్యారంభముగలియు వత్సరములలో పరమేశ్వరుని సందర్శింప మల్లికార్జున పండితారాధ్యులవారీరాజ్యములోని నల్లగొండ చెంతగల పానుగంటి విశ్రమించెను. కవితామృతము దేశమునకు నించెను. ఈమహాత్ముని వదాంకములు హనుమకొండ, రామప్పలో గలవు. శ్రీశైలము చెంతగల ఈరాజ్యములోని వెల్లటూరిలో నీయన మరణించెను. ఆంధ్రకవులలో నీయనను (జన్మచేగాదు) కవితాప్రచారముచే మొదటికవిగా విశ్వసింపవచ్చును. అనంతరము ఈయన రచనములు ద్విపదలో పలికిన మహాకవియగు పాల్కురికి సోమనాథుడు పండితారాధ్య చరిత్రము రచించినాడు. సోమనాథుని రచనములు భాష కమూల్యభూషణములు. ఈయన పాలకురికనివాసి. అదియే వరంగల్లు చెంతగల పాలకుర్తి.

గణపతిదేవుడు దయా సత్యశౌచ సంపన్నుడగు శాంతమూర్తి. ఈయనకాలమున శిల్పములకు, అపూర్వ తటాకనిర్మాణయునకు, ఉత్తమగ్రంథరచనమునకు మంచి యవకాశము లభించెను. ఈకాలముననే తిక్కన సోమయాజి ఓరుగంటి కరిగి నరుదెంచి సారస్వతలోపాసకులను తెక్కలిక్రీడార? గాన్యరంగమున జేర్చినాడు. నాటికవులలో జాయసేనాని, శివదేవయ్య మున్నగు ప్రముఖుల గుణప్రశంస కాలహరణహేతువు. గణపతిదేవుడు శాంతిస్థాపకుడగుటచే నాకాలమున ప్రజలు వెలనాటిచోడులతోడను, నతవాటివారితోడను గుడిమెట్ట, ధరణికోట రాజులతో బాంధవ్యము నెఱపి దేశమంతయు రక్తసంబంధముగల యొక రాజవంశకుటుంబములోనికి జేర్చెను. రుద్రమదేవి గణపతిదేవుని పుత్రి. చాళుక్య వీరభద్రుని భార్య. రుద్రమదేవి కాలమునుండి ప్రతాపరుద్రునివఱకు గల సంస్కృతాంధ్రకవుల సంఖ్య అతివిస్తృతము. కాని వారిలో గ్రంథములు మాత్రములు విస్మృతప్రాయములై యట గోచరించును. [ఈ సందర్భమున ఆకాలపుకవులు వారిగ్రంథములు ప్రతాపరుద్రీయమునందలి చారిత్రక విశేషములు పెక్కులు తెలిపిరి, అవి స్థలసంకోచముచే నిట నుదాహరింపజేము]

కాకతీయులు లలితకళాప్రియులు. ఓరుగంటి నాలుగుద్వారముల మధ్య స్వయంభూదేవాలయముండెడిది. అచటివాళ్లు త్రవ్వుటచే నందలి మనోహరములగు శిల్పములు పెక్కులు దర్శింపగలిగితిమి. నల్లని సాలగ్రామ శిలపై సుకుమారహస్తులగు శిల్పులు జీవకళలుట్టిపడునట్లు అశ్వగణములు, గజసారథులు, వీరవిహారములు, లతాదికములు, నొలుసులు సహజవిలాసములతో చెక్కిరి. ఆంధ్రుల శిల్పకౌశలము దర్శింప నాసక్తిగలవారికి ఓరుగల్లు ప్రధాన స్థానములు. ఇంకనీ కలలే చిత్రశిల్పములతో గోటగోడలలో పలుతావుల గోచరించుచున్నవి. ఈశిలాశకలములనుండి ఆంధ్రుల శిల్పకౌశలము గమనించు పద్ధతి మేమిట్లు వివరించితిమి.

సీ॥ చెదరవీథుల బడ్డ సింహావిగ్రహములు
గజగజములమేన గలుపుకొమ్ము
బల్లెంబుగొని గ్రొచ్చ వచ్చురాహుతు మేను
శిథిలాశ్వ తనువుతో జేర్చుకొమ్ము
కూలిపోయిన శిలాకుంభంబులు
మహోన్నత ద్వారశిరముల దార్చుకొమ్ము
విరిగిన రమణీయ విగ్రహావళి దేవ
నిలయహర్మ్యములపై దీర్చుకొమ్ము
అవలగనుదోయిమూసి మహాంధ్రనగర
దివ్యతరరూప రేఖ జింతించుకొమ్ము
ఆంధ్రసోదర! పూర్వ మహాంధ్రనగర
గురుతరమహస్సు నీలోన గోచరించు

కాకతీయులు తమరాజధానియగు ఓరుగంటికి ఆంధ్రనగరమని పేరిడిరి. ఆంధ్రుల యభ్యున్నతి-ఆవనతి యాశిథిలనగర శిలాఫలకముల యందు గానవచ్చుచున్నది. ఇట్టి పవిత్రస్థలమున జన్మించినవాడు ధన్యుడు. ఈయంశమును మనస్సునదుంచుకొని మున్ను మేమిట్లొకమాట చెప్పియుంటిమి.

"జననము లేని నీచరణ
సారససేవన జీవనంబునా
కొనరుపు మీశ కోదనుచు
నొక్కెడ జన్మముగాద్భుచో బంధవనము ఓరుగల్లు నగరంబున
బ్బాధ చక్రవర్తి జన్మమునా
కొనరుపు మీగంగ నాకోరిక
నందెద శిల్పశిలాంతరంబునన్".

నిజాము కాలేజి చర్చా సంఘము

శ్రీబకరి గత ఫిబ్రవరి ఆంధ్రచర్చాసంఘపు వార్షికోత్సవము జయప్రదముగా జరిగినది. అధ్యక్షులగు శ్రీయుత పింగళి వెంకటరామారెడ్డిగారు బాలురఆంధ్రభాషాభిమానము, నాటకకళాకౌశలము మిగుల ప్రశంసించిరి. బాలురకు పోటీపరీక్షలుపెట్టి యందు గెలిచినవారికి పతకములు, గ్రంథములు బహుమతిగ నొసంగిరి. అందు యోగ్యతశీలాదేవియను నొక విద్యార్థినియు బహుమతిగ్రంథము పడయుట విశేషము. బాలురు ప్రదర్శించిన బాగుబాగులను నాటకము సభ్యులచే బాగుబాగనిపించినది. ఒకముదుసలి బ్రాహ్మణుడు నవనాగరిక వేషము వేయబోయి పరిహాసపాత్రుడగును. వీనికి బాగుబాగను సంకేతనామ మేర్పడును. ఈ పాత్రధారి భావప్రచురణము మనోహరముగనున్నది. ఈతని పరిభవింప నొకవిద్యార్థి ప్రయత్నించుట హాస్యరసపోషకముగ నున్నది. ఈపాత్రధారి సంభాషణము, సమయజ్ఞత నైజచర్యలవలె తోచు నాటకశాల కొదేమొయను భ్రాంతి కలిగించెను. స్త్రీపాత్రము ధరించిన బాలుని భావప్రకటనములు, తేలకుట్టుటచే జేసిన విలాపము సహజము ననిపించినవి. ఇవి యీ నాటకమున ప్రత్యేక ప్రశంసనీయములు. తక్కిన పాత్రధారులును నేర్పుకలె విద్యార్థులు పరీక్షలయందు గావించు పరీక్షాపఠన ప్రదర్శనము ప్రహసనముగ నొకవిద్యార్థి యుగము రచించెను. అందుగల సంభాషణ వైఖరి వారి చిత్తవృత్తుల నచ్చొత్తినటులనుండెను. మొత్తముమీద బాలురలో నాటకప్రదర్శనమున చక్కని భావప్రకటనము గోచరించినది. ఇంక కొంత శ్రద్ధ చేసినచో ఈబాలురు నాటకకళాకౌశలురు కాగలరని చెప్పవచ్చును. సారస్వత సేవకు బాలుర దిద్దుచున్న ఆచార్యులగు శ్రీ సురుంగంటి సీతారామయ్య ఎం.ఏ., విద్వాన్ నరిపల్లి విశ్వనాథశాస్త్రిగారల కృషి ప్రత్యేకించి ప్రశంసింపదగినది. ఆంధ్రజనుల యభిమానమునకు నిజాము కాలేజి ఆంధ్ర చర్చాసంఘము పాత్రముగనున్నదనుట సత్యము.

విన్నారా?

[illegible]

* * * * *

[illegible]

* * * * *

[illegible]

గ్రంథ సమర్శనము

జగత్కథ

[illegible]

ఇది ఆంగ్లభాషలో జగత్ప్రసిద్ధులగు [illegible] (History of the world) అను గ్రంథమునకు తెలుగు [illegible] "ప్రపంచచరిత్ర" [illegible]

[illegible]



గ్రామ సమాచారములు

రాళ్ళవానలు

సిద్దిపేట: ౨౩-౫-౪౫ ఫ.

వారముక్రిందటనుండి [illegible], చుట్టుపట్లను రాళ్ళవానలు కురియుచుండినవి. ఇప్పటికిని ఆకాశము మేఘాచ్ఛాదితమైయే యున్నది.

ఇక్కడ [illegible] పట్టెలు [illegible] చేయబడుచున్నవి. [illegible] గ్రామమంతయును [illegible] మాత్రమే యున్నవి. [illegible]

[illegible] ప్రత్యేకముగా ఏర్పాటు లేనందున [illegible] పోయినందున. [illegible] వ్యాధులు [illegible] లేదు. [illegible] విజ్ఞప్తి [illegible] వర్షములలో [illegible] పరిపాలకులచే [illegible] యుందుము.

విమాన సౌకర్యముల ఏర్పాటు

వరంగల్లు: ౨౩-౫-౪౫ ఫ.

కొన్నిదినములక్రిందట మన ప్రభుత్వమువా [illegible] ఇక్కడ విమానములు దిగుటకు అనుకూలమైన స్థలము నిర్ణయించుటకై పంపియుండిరట్లు అజంమ్యాన్ తెల్పుచున్నది.

నాగరకర్నూలులో [illegible] శాసనము

నాగరకర్నూలు ౨౩-౫-౪౫.

[illegible] నాగరకర్నూలు [illegible] ఒక [illegible] శాసనము [illegible] కనుపించుచున్నవి [illegible] కే. యల్లయ్యగారి [illegible] [illegible]

ఇట్లు విన్నవించు, పి. [illegible] నరసింహ

ప్రభుత్వ అధికారుల రాక

ఉస్మానాబాదు: ౨౩-౫-౪౫ ఫ.

[illegible] గారు, [illegible] మరియు [illegible] వచ్చిరి. [illegible] పరిశీలించిరి [illegible] ఇందు [illegible] నుపాలు [illegible] కర్పించుచున్నారు.

ముఖ్యమగు నోటీసు

నా [illegible] ప్రాంతమున [illegible] నం. [illegible] ముఖ్యముగ [illegible] నుండి [illegible] పోయినది. [illegible] వానికి [illegible] బహుమానము [illegible]

ఇట్లు,

[illegible]

[illegible]

[illegible]

త్యాగరాజమహోత్సవము

[illegible]

పురపాలక సంఘపు సామాన్య సమావేశము

పురపాలకసంఘపు సామాన్య సమావేశము [illegible] జరుగగలదు. [illegible] ముఖ్యమైనవి [illegible] నియమములు ఏర్పాటు చేయుటను గురించినవి.

[illegible]

[illegible]

[illegible]

యునాని వైద్యాభివృద్ధి యత్నములు

[illegible]

శ్రీ శ్రీ గద్వాల మహారాణిగారు

శ్రీశ్రీశ్రీ గద్వాల మహారాణిగారు, [illegible] విచ్చేసిన పండిత [illegible] సన్మానించిరి.

[illegible] ఉపన్యాసములు

[illegible]

ఢిల్లీకి అజంజా [illegible]

[illegible]

ది మైసూరు ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడు

(అత్యున్నతమైన సంస్థానములో అదర్శమైన జీవిత భీమా కంపెని)

హెడ్ ఆఫీసు: బెంగళూరునగరము

[illegible]

మిస్టర్ [illegible]
మొదట [illegible]
[illegible] బోర్డు

[illegible]

[illegible] వ్రాయుము:— ది జనరల్ మేనేజరు,
మైసూరు ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడు, శ్రీ నాగేశ్వర బిల్డింగ్సు,
శ్రీ నరసింహరాజ రోడ్డు, బెంగుళూరు సిటీ

రాయల్ టాకీస్‌లో
[illegible]

పాంచాలపుత్రుడు

[illegible]

హిందుకేసరి

లో నటించేయును

మాస్టర్ ఖాను సర్దారు
మన్సూరు మాస్టరు మహమ్మదు

కృష్ణాటాకీస్‌లో
[illegible]

సైఫ్‌సులేమాని

[illegible]

సర్దార్ [illegible], జెబున్నిసా
కాబులి

వచ్చుచున్నవి

భిఖారణ్

వేంరాత్రి

ఆజాదీఅబిలా

వెస్టెండు టాకీసులో

27—2—36 గురువారమునుండి

డబల్ ప్రోగ్రాం

రష్యన్ పార్టీ

వారు స్టేజిమీద తమ నటనాకౌశల్యమును
బంతిఆట, గారడీ, హాస్యము బహువినోదముగా
చూపెదరు.
ఇదిగాక వేరేన్యూథియేటర్సు ఫిల్ముకంపెనీవారి

చండీదాసు

చూపబడును.



గోలకొండపత్రిక

యువ నామ సం॥ ఫాల్గుణ శు॥ ౧౦

సోమవారము

జపాను పరిస్థితులు

ఇటీవల జపాను దేశములో జరిగిన ఎన్నికల ఫలితములు జపాను సేనలలో నుండు యువకాధికారులను పెట్టికోపము లో ఒడలెరుగనివారినిగ జేసెను. ఈ ఎన్నికలందు మితవాదులని తలచబడిన వారికి అధికముగ విజయము చేకూరెను. అందుచేతనే మంత్రివర్గముయొక్క విధానమంతయు మితవాద విధానముగ నుండగలదనునది స్పష్ట మయ్యెను. జపాను సేనలలో కొందరు యువకాధికారులు ఉదుకురక్తము గలవారు కలరు. రెండు మూడేండ్ల క్రిందట ఉత్తర చైనాలో మంచుకోయను ప్రదేశమందు జపాను యొక్క అధికారము స్థాపించబడినదనిన, దానికి ఇట్టి "ఉడుకురక్తము" గలయువక సేనాధికారుల సామ్రాజ్య విస్తరణకాంక్షచే ప్రేరేపితమైన అధిక ప్రసంగమే ముఖ్యకారణము, కావున ప్రభుత్వములోనుండు మంత్రులు అనుగమనుపనువారల చర్యలనాక్షేపించు చుండిరి. వారు యుద్ధక్రియను సుళువుగా అనుకూలించువారు కారు. పీరు జపానుయొక్క నౌకాదళమును హెచ్చించుటను కంటనే అంగీకరించరు. యువక సైనికాధికారుల ఆలోచనలు ఏమనగా, జపాను యొక్క సామ్రాజ్యము అంతకంతకు హెచ్చుచుండవలెను, అందుకై యుద్ధములు జరుగుచుండవలసినదే, ఆయుధములకై ఖర్చు హెచ్చించబడవలసినదే, పశాఖపై ఖర్చు తగ్గించినను తగ్గించవచ్చును, ముందుగా సైనికశాఖను హెచ్చించితీరవలెనదే. కాని ఇప్పటి ఆర్థికమంత్రి ఇందుకు పెద్ద ఆటంకమాయెను. ఇపుడు ఎన్నికలలో అట్టి మంత్రివర్గమునకే జయము కలిగెను. పీకి జయమునకు తోడ్పడిన మితవాదపక్షమునకు ఈసైనిక వ్యయము హెచ్చింపు అనిన, ఎంతమాత్రము గానొ గిట్టదు. అది దేశముపై పన్నుల భారమును హెచ్చించును. నేడు పదుకొలది అగ్ని యింకను ఎక్కువ వాంఛనట్లు, ఈరోజు సేనలలో కొంచెము హెచ్చించిన, ఈరోజు ఒకయుద్ధము కనుమతించిన రేపుయింకను హెచ్చింపు చేయకతప్పదు, రేపు మరొకయుద్ధము నను మతించక తప్పదు. ఇట్లు సేనలను యుద్ధముచేయునిది ఊరకయుండలేని ఒక దురవ పర్పడును. కాబట్టి మొదటనే ఈ దుష్ప్రవృత్తిని నిర్మూలించవలెనని మితవాదుల అభిప్రాయము. మరియు సైనికశాఖవారు కోరినచో, యుద్ధము,లేనిచో లేదా? దానికర్థమేమి? సైనికశాఖను సాధారణముగా "రాజకీయము లోని బడాబని కలుపము చేసినవారేయేకదా! అట్లు కొనసాగించెదనుచుందురు. దేశము యుక్తాయుక్త విచక్షణపరుల చేతులలోగాక సైనికుల చేతులలో చిక్కిపోవును. అందువలన అట్లు కాసీయగూడదని మితవాదుల మతము.

ఇట్టి మతము, అభిప్రాయములు విధానముగలవారే ఇపుడు ఎన్నికలలో అత్యధికసంఖ్యాకులుగ నెన్నుకొనబడిరి గెలుపొందిన మరిరెండు పక్షముల సభ్యులుకూడ మితవాద పక్షమునకే తోడ్పడునట్లు సూచించేయబడినది. ఈసారి అకస్మాత్తుగా విజయముపొందిన జనసామాన్యపక్షముయొక్క తత్వముకూడ యుద్ధసంబంధముగుఖర్చులవిషయములో మితవాదతత్వమే. ఇక ఏమి గతి? యువక సైనికాధికారుల మాటలకు ప్రబల ప్రాతికూల్యమేర్పడినది. ఈ ఎన్నికల ఫలితములు ఫిబ్రవరి ౨౨వ తేది దృగ్గోచరములయ్యెను ఈపరిస్థితులలో, వారలందరును ఏకమై పిచ్చెత్తినట్లు తమకు ప్రతికూలురైన ముఖ్య రాజకీయ నాయకులందరిని చంపిరి. ఈ ఘోర కృత్యములకు ఇప్పటి ఆర్థికమంత్రియు, ప్రధానమంత్రియు, ఇంకను ముఖ్య ప్రభుత్వాధికారులు పలువురును ఎవరిండ్లలో వారు బలి చేయబడిరి. మిగిలియున్న మంత్రులందరు రాజీనామాలనిచ్చి, ఒక సైనికాధికారికి తమ అధికారమునంతయు అప్పగించిరి. సేనలలోనే యీ ద్రోహమునకు అంగీకరించని పక్షమువారును పలువురుగలరు కదా! వారలును పోలీసు అధికారులును తిరుగుబాటుచేసిన సైనికులను ముట్టడివేసి కొందరిని పట్టుకొనిన మరుక్షణమే పూర్వ మంత్రివర్గమందు ప్రధానమంత్రి తరువాతివారగు గోటోగారు ప్రధానమంత్రిగ ప్రకటించబడిరి. సాకా సైనికాధికారులు శాంతిని స్థాపించుటకై నియమించబడిరి. ౨౭వ తేదినాడు యుద్ధశాఖాధికారులు ఎదురు తిరిగిన వారల ప్రతినిధులనుపిలిపించి సమాధానమును కంగీకరించనిచో బలవంతముగ లొంగదీయబడగలరని తెలిపిరి అందుపై ఎదురుతిరిగిన వారలు పోరాటము లేకయే అంగీకరించిరట. కాని సమాధానము కుదరనట్లును, ఎదురు తిరిగినవారు ఇంకను ఎక్కువమందిని చంపగల ఉద్రేకముతోనేయున్నట్లునుతరువాతి వార్తల వలన తెలియుచున్నది. ఈపరిస్థితులలో క్రొత్త ప్రభుత్వము ఏర్పడు విషయము పెద్ద సందిగ్ధస్థితిలో నున్నది

ఎటువచ్చినను ఎదురుతిరిగిన సైనికుల తత్వమున కనుకూలించు ప్రభుత్వము ఏర్పడవలసినట్లే కనబడుచున్నది. అంతే జరిగినచో, ఇక సైన్యసంతయు కబళించుట జపాను మొదటి యత్నము కాగలదు. చైనాలో బ్రిటిషువారికి, అమెరికా వారికిని సంబంధములున్నవి. రష్యాకును సంబంధమున్నది. ఈస్థితిలో జపానుకు ఆ దేశములన్నిటితోను సంఘర్షణ మేర్పడగల అవకాశము యొక్క బీజములు ప్రస్తుతము లేవదీయబడిన పరిస్థితులలో నిమిడియున్నవని ప్రపంచమంతయు భయపడుట నిరాధారము కాదు. ఈసంఘర్షణలో ప్రపంచయుద్ధము పుట్టినను ఆశ్చర్యముండజాలదు.

వ్యవసాయేతరభూముల విషయములో సూబేదార్ల నిర్ణయము

ప్రభుత్వప్రకటన

౧౩౪౦ ఫసలీలో ౯౯ మొహరమ్‌లో జారీయైన మాల్గుజారీ నియమావళి (లాండ్ రెవిన్యూ కోడ్) యొక్క ౨౦, ౧౨౩ సెక్షనులు (విభాగములు) ౧౩౪౪ ఫసలీ ౨౧వ తారీకునాడు జరిగిన సుబేదారుల సమావేశమునందు చర్చింపబడినవి. ఆచర్చకు ఫలితముగ సుబేదారులు చేసిన సిఫారసును ప్రభుత్వమువా రంగీకరించి దానిననుసరించి ఈ క్రిందినిర్ణయమును గావించిరి. ఎవ్వరేని తమభూమిలోని యొక భాగమును వ్యవసాయమునకు కాని మరేపనులకైన వినియోగింపదలచుచో అందునిమిత్తము ప్రభుత్వమువారికి దరఖాస్తు పంపుకోవలెను. ప్రభుత్వమువారు ఆట్టిదరఖాస్తులను మంజూరుచేసి సదరుభూమిధారాను (శిస్తును) దానుగుణముగ మార్పుచేయుదురు ఆట్టిభూములను అధికస్థాయమునందు పెట్టుదలచినయెడల వ్యవసాయ భూములపై విధించవలసినధారా నే (శిస్తును) విధింతురు. వ్యవసాయముకాని ఇతరపనులేవో నిర్ణయించుట అవ్వల్ తాలూక్దారులవిచక్షణకు ఎడుపబడినది సదరుభూమిలో గడ్డిపెంచుచున్నారో లేక సస్యములను పండించుచున్నారో, లేక గడ్డికుప్పలు ఇటికెలవేయుట కుపయోగించుచున్నారో, లేక లపభోగ్యమున్నవాటికై కొట్లుకొరకు ఉపయోగించుచున్నారో అవ్వల్తాలూక్దారులు నిర్ణయించెదరు.

వైద్యకళాశాల

౨౬-౫-౪౫ రోజు ప్రిన్సుపాల్ గారి ఆధ్యక్షతన వైద్యకళాశాలలో ఒకసభజరిగినది వైకశాల సంఘకార్యదర్శిగారు వైద్యకళాశాల విద్యార్థులకు యూనిఫారము అత్యవసరమని చెప్పుచు, ఐరోపాఖండములో ప్రసిద్ధికెక్కిన ఈటన్ కాలేజిలో యూనిఫారము న్నాదనియు, ఇకఆసియాఖండములలో జపాను యందే యూనిఫారము పాటించువారనియు, చిన్నతరగతినుండి పెద్దతరగతివరకు నీలిరంగుకోటు యూనిఫారమువారికున్నాదని చెప్పుచు ఈ క్రిందియూనిఫారము తమకళాశాలకు నిర్బంధింపవలయునని ప్రతిపాదించిరి.

వేసవిలో.—తెల్లకోటు తెల్లపంట్లోను,టర్కికొలకుపట్టు.

ఇకచలికాలములో, నీలిరంగుకోటు-తెల్లపంట్లోను టర్కికొలక. తెల్లకమీజు కోటుపై కళాశాల ప్రత్యేకచిన్న ముండవలయును.

వీటోపియైన వాడనచ్చును. విద్యార్థినులు తెల్ల-నీలిరంగుల చీరలకట్టుకొనవలెను. కానివారికి నిర్బంధములేదు.

యూనివర్సిటి కౌన్సిలునుండి ఈయూనిఫారము మంజూరు చేయించుకొనవలెను. యూనిఫారములోలేని విద్యార్థులు, విద్యార్థినులు కళాశాలలోను, వైద్యాలయములోను ప్రవేశింపజాలరు

ప్రభుత్వకార్యాలయములకు సెలవు

౬ జిల్హజ భక్రీదు యొక్క మరుపు సా॥ ౪వ ఫ సా॥ ఉర్సుజరుగును, కావున ఆరోజు నగరములోని ప్రభుత్వకార్యాలయములకు. పాఠశాలలకు ఆదివనము సెలవు. ౧౨౨ ఫర్వర్దిహాత్ ఫాస్సులు అజ్ఞానుసారం మంజూరుచేయబడినదని పైనాన్సు కార్యదర్శిగారి ౨౫-౫-౪౬ నాటి గష్టీవలన తెలియుచున్నది.

మదీనాకు రెండువందల రూపాయల సహాయము

హుజూరు సర్ నవాబ్ ఆజం ఒహాదరుగారి ఆజ్ఞానుసారము మదీనాలోని నేతపత్రిక కార్యాలయపు పరిస్థితి వ్యక్తపరచునంతవరకు ప్రతినెల రెండువందల కల్దారు రూపాయల సహాయము నొసగుటకును, ఇాది ఏడుము పైనున్న కరోడ్గిరిపన్ను ఎత్తివేయుటకును అంగీకరించబడినది.

పాసుపోర్టు ఫీసు

పాసుపోర్టు నొసగుట కధికారముగలయుద్యోగులకు, దానిని టిప్పాటికొక్కట్ల రూపమునగాని, నగదురూపమునగాని తీసుకొనుటకు ప్రభుత్వ గజటు పోటువా రధికారము నిచ్చియున్నారు. పైయాజ్ఞానుసారం మికముందు రవిదెన్సులో పైరెండువిధముల ఫీసు స్వీకరింపబడగలదు.

రాకపోకలు

శ్రీ మొహియొద్దీన్ అహ్మదు నాజం కరోడ్గిరిగారు ఢిల్లీలవారానుండి ౨౩వ ఫర్వర్దినాడు తిరిగివచ్చిరి.

రికార్డ్సు ఆఫ్ రైట్సు విషయ శిక్షణకై క్రొత్త అధికారి

మనరాజ్యములో క్రొత్తగా ఏర్పాటు గావింపబడిన పట్టాదారులదాఖిలా (రికార్డ్ ఆఫ్ రైట్సు) సంబంధించిన శిక్షణము నొసగుటకు భారత ప్రభుత్వపు ఉపకారవేతనము తీసుచున్న మామ్లతుదారులకు శ్రీయుత యస్.బీ. కాశీగారిని కలార్ [౨౫౦] రూపాయల మాస వేతనముపై రికార్డు అఫు రైట్సు శిక్షణాధికారిగా నియమించుట కంగీకరింపబడినది.


ఆబ్కారీమొహతెమీములసమావేశము

హైదరాబాదు ౨౩ ఫర్వర్ది:— నిజామతు అబ్కారీ కార్యాలయమున మూడుదినములవరకు మొహతెమీముల సమావేశము జరిగినది. దాదాపు అన్నిజిల్లాలనుండియు మొహతెమీములు వచ్చియుండిరి ఆదికారములు, నియామకములు మున్నగు విషయములపై చర్చలుజరిగి పరిష్కరింపబడినవి.

ఉద్యోగములలో మార్పులు

మీర్ నిజాంఅలీ మదద్గారు వరంగల్ జిల్లా నల్లగొండగారు కోరిన అయిదు నెలల రుఖ్సతు ఖాస్ అంగీకరింపబడినందున వారిస్థానమున మీర్ నకీఅలీ జనగామ పేష్కారుగారు నియమింపబడిరి.

అవ్వలు తాలూక్దారు ఆవ్వల్ తాలూక్దారులగు గులాంఅహ్మదు ఖాన్ గారు వరంగల్‌లో-కూడా బేదారుల గా తాత్కాలికముగ నియమింపబడినందున వారిస్థానమున జాల్నా డివిజన్ దువ్వం తాలూక్దారుగారగు నాయుడు ఏకనాథ్ గారు తాత్కాలికముగ నియమింపబడిరి.



హైదరాబాదు కార్ఖానాల శాసనము విస్తరణ

ఏరోజుగాని ౧౦ మందికి తక్కువగాని పనిజరిగల వడ్లగిర్నీకికూడ శాసనము వర్తింపజేయు ప్రకటన

ప్రభుత్వప్రకటన శాఖవారిట్లు తెల్పుచున్నారు.

౧౩౩౭ వ ఫసలీలో చేసిన హైదరాబాదు కార్ఖానాలశాసనముయొక్క రెండవదఫాలో ౩ (వ) అనుభాగమునకు చేర్చబడిన నియమములో ఇవ్వబడిన అధికారము నుపయోగించి, ప్రభుత్వమువారు సంవత్సరము ఏరోజుగాని ౧౦ మందికంటె తక్కువగాని పనివాండ్రపేజరీగల వడ్లగిర్నీని ఈ క్రింది కారణములచే కార్ఖానాయని ఎంచబడుటకు తీర్మానించుటయైనది.

౧. కార్ఖానాల శాఖనుండిచేరిన నివేదికలవలన బైటపడుచున్నదేమనగా, ఇపుడుండు వడ్లగిర్నీలలో మూడింట రెండుపాళ్లు ఏవిధముననుగాని కార్ఖానాల శాసనమునకు లోబడుట లేదు. ఎందుకనగా సంవత్సరములో ఏఒక్కరోజైనగాని ఆ కార్ఖానాలలో పనిచేయువాండ్రు ౧౯ మందికి మించుటలేదు.

౨. వడ్లగిర్నీలన్నియు కార్ఖానాల శాసనమునకు లోబడియుండుట అవసరము. ఏల యనగా ఈ గిర్నీలలోనుండు మరలు చాలాచిక్కైనవి. వాటికి మంచి కంచెలను ఏర్పాటుచేయనిచో అవి చాల ఉపద్రవకారకములు కావచ్చును. ఈకార్ఖానాలలో స్త్రీలు ఎక్కువగాగలరు. శాసనముచే కట్టుదిట్టములు చేయనిచో వారలు రోజుకు ౧౪ మొదలుకొని ౧౬ గంటలకాలము పనిచేయించబడుచుందురు. ఈ కార్ఖానాలలో వెలుతురు, గాలి సౌకర్యములు చాలా అసంతృప్తికరములు. అందుచేత ఆ కార్ఖానాలను కార్ఖానాల శాసనమునకు లొంగునట్లుచేసిననేగాని ఆ శాసనములో కార్ఖానా ఆరోగ్యపరిస్థితులకు సంబంధించిన నియమములను అమలుపరచ వీలులేకున్నది.

౩. ఇప్పుడు పెద్దపెద్ద కార్ఖానాలు కార్ఖానాల శాసనమునకు లోబడియున్నవి కావున అవి తక్కువ గంటలసేపు పనిచేయుచుండగా చిన్న కార్ఖానాలను ఎక్కువకాలముపని చేయనిచ్చుట అన్యాయమగును. చిన్న కార్ఖానాలను శాసనమునకు లొంగునట్లు చేయనిచో, ఇప్పటికే ఎక్కువగానున్న ఈచిన్న కార్ఖానాల సంఖ్య ఇంకను హెచ్చగలదు. అందుచే పనివాండ్రలో చాలమందికి కార్ఖానాల శాసనము చేసినందువలన కలుగవలసిన లాభము దక్కకుండపోవును.

దడువై రామన్నగారు

(హైదరాబాదు ఉస్మానుగంజు)

౨౯—౫—౧౩౪౪ ఫ.

		పల్లా 1కి రూ.అ.ప
బక్షి గోధుమలు		,, ౧౨౪-౧౩
గోధుమలు కొలాల్య మొ॥		,, ౧౨-౧౩
బియ్యముదొడ్డువి మొ॥		,, ౧౨౪-౧౩
,, నాసకరాంలు క్రొత్తవి		,, ౧౩౪-౧౪
,, డిటో పాతవి		,, ౧౫-౧౬౪
,, కిచిడిసాంబారులు క్రొత్తవి		,, ౧౬-౧౭
,, రామసాగరాలు క్రొత్తవి		,, ౧౪-౧౪౪
,, ఉసోడీలు మొదలు		,, ౨౦-౨౬
కందులు	పెద్దవి	,, ౯-౯
కందిపప్పు	పెద్దది	,, ౧౩-౧౩౪
పచ్చపెసలు		,, ౯౪-౯౪
పెసరపప్పు		,, ౧౪౪-౧౪౪
వల్లిపెసలు		,, ౭౪-౯
మినుములు		,, ౭-౭౪
మినప పప్పు		,, ౧౩౪-౧౪
ఉలవలు		,, ౬-౬౪
జొన్నలు		,, ౭౪-౯
శిరి సెనగలు		,, ౧౧-౧౧౪
సెనగలు	క్రొత్తవి	,, ౯-౯౪
పుప్పు		,, ౧౨-౧౨౪
తవుడు		,, ౩౪-౪
పత్తిగింజలు		,, ౭౪-౯
అలచందలు		,, ౭౪-౭౪
ఆవములు		,, ౭౪-౮౪
బటానీలు		,, ౭-౯
తెల్లనువ్వులు		,, ౨౨౪-౨౩
బెల్లము		,, ౧౦౪-౧౩
ఎఱ్ఱ చక్కెర		,, ౧౪-౧౪౪
తెల్ల చక్కెర	కేరంకి	,, ౧౨౪-౧౩
మదరాసుచక్కెర		,, ,, ౧౬-౧౪
వేరుసెనగ	చిన్నవి	,, ౧౬౪-౧౩
పసుపు		,, ౧౫-౧౭
మిరప కాయలు మొదలు		,, ౧౯-౨౦
చింతపండు క్రొ॥ మొ॥		,, ౨౨౪-౨౪
పెంతులు మంచివి	16 సేర్లకు	,, ౨-౨౪
అల్లం	12 సేర్లకు మొదలు	౧౪-౧౪
నెయ్యి	40 సేర్లకు	౪౦-౪౪
ఉల్లిగడ్డ	పల్లా 1కి	౭౪-౮౪
చింతపండు పాతది		౨౦-౧౯
నువులు		౧౦-౯౪
గడ్డినువ్వులు		౧౨-౧౨౪
లంకలు		౭-౮౪
లంకపప్పు		౯౪-౯౪
లంకపిండి		౯౪-౧౦

ఖోడంగల్లు తాలూకాలోని గ్రామమగు బొమ్మరసుపేటలో ఒక ప్రాథమిక పాఠశాల భవనమును క్రొత్తగా కట్టించుటకై ప్రభుత్వమువారు అనుమతి నొసంగినారని తెలియుచున్నది.

అస్పృశ్యతా నివారణ సప్తాహ ప్రవచనములు

జగద్గురు శంకరాచార్యులవారి ఏర్పాటు

వెంకత్తుమీదమాడగా, అంబేద్కరుగారు హరిజనుల ఉద్ధరణకై సవర్ణులవల్ల పనికాగలదను ఆశ తనకులేనట్లు ప్రకటించి. హరిజనులందరును హిందూమతము నుండి తేచిపోవలెననిసల హా నిచ్చినప్పటినుండియు హరిజనోద్ధరణ రంగమున శంకరాచార్యులవారు ఎక్కువగా తిరుగుచున్నారు. సనాతనమతధర్మ సంఘము మున్నగు సనాతనుల సంఘములు అస్పృశ్యులనబడువారిని హిందువులలోనే ఉంచుకొనుటకైయితు గలజాపుచు తక్కినహిందువులందరికిగలసాంఘిక హక్కులన్నియు హరిజనులకును గలవని తీర్మానించి బహిరంగముగ ప్రకటించుచున్నారు. ఇదిగొప్పవిషయమే. పీఠాధిపతులను కొన్నినెలలక్రిందటివరకు, "హరిజనులు" స్పృశ్యుల హక్కులనన్నిటిని అనుభవించజాలరని అనుచుండియుండలేదా! కొన్నినెలలక్రిందటివరకు సనాతనుల సంఘములు అధికముగా హరిజనులతో దేవాలయ ప్రవేశము చేయుట కభ్యంతరములేదని చెప్పిరేగాని అస్పృశ్యులకు దేవాలయప్రవేశమును అనుమతించలేదుగదా! అట్టిది నేటికి నేటికిగల మార్పుచూడుడు. ఈమార్పు మహావేగముతో పరుగెత్తుచున్నట్లు తోచును.

ఎలననగా, ఇపుడు మహారాష్ట్ర దేశములో సనాతనుల కోటస్థానమగు నాసికలో అస్పృశ్యతానివారణ బోధనుగూర్చి సప్తాహప్రవచనములు ఏర్పాటుచేయబడియున్నవి. వీటిని ఏర్పాటుచేసిన కమిటీకి శంకరాచార్యులవారే అధ్యక్షులు. ఈసప్తాహమునకు మాలవ్యాపండితుడు వచ్చి పాల్గొనునట. మహారాష్ట్ర దేశములో మూలమూలలనుండియు గొప్పగొప్ప పండితులు, హరిజననాయకులు ఈ సప్తాహమునకురానున్నారు. మాలవ్యాగారు మార్చి ౧౨వ తేది రావచ్చును. వారు నాసిక దేవాలయములోనికి ప్రవేశమునకై హరిజనులు చేయు సత్యాగ్రహమునుగూర్చియు, రామరథోత్సవములో హరిజనులు చేరుటనుగూర్చియు ఉపన్యసింతురట.

అయితే సప్తాహము ఇంకను నాసికప్రాంతములోని సనాతనబ్రాహ్మణులకును, హరిజనసంస్కర్తలకును మధ్య సామరస్యము కల్గించుటకై వెదకుచున్న మార్గములలో నొకటిమాత్రమే. తక్కినవేవో ముందుగాని బయటపడవు.

అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ

కార్యకారిణి సభకు గిరిగారి ఎన్నిక

న్యూఢిల్లీలో ఫిబ్రవరి ౨౦ నాడు కాంగ్రెసు పార్టీ సభయందు శ్రీ శ్రీ బార్డలాయ్‌గారి స్థానమున కార్యనిర్వాహకవర్గమునకు వి. వి. గిరిగా రెన్నుకొనబడిరి.

బహావల్పూరు సంస్థానములో హిందూ సభలకు నిషేధము

బహావల్పూరు సంస్థానమున చెలరేగుచున్న ఆందోళనయందు పాల్గొనుచుండెనని అనుమానించి నవాబు సంస్థానములోని హిందూసభల నన్నిటిని అక్రమ సంఘములుగా జనవరి ౨౫ తేది ప్రకటించిరి. తదనంతరము కొన్ని సభలు ఆందోళనలో పాల్గొనుట లేదని తెలిసి మిఠా చినబాదు, అలహాబాదు, రహింయర్‌ఖాను హిందూ సభలపై ఉత్తరవు వర్తింపదని నవాబు ప్రకటన గావించిరి.

టిక్కెట్లులేని ప్రయాణీకుల యెడ చర్య

రైల్వే సెంట్రల్ అడ్వైజరీ కౌన్సిలులో చర్చ

శాసనము చేయుటకు ఇష్టములేకుండుట

న్యూఢిల్లీ: ఫిబ్రవరి ౨౨.

టిక్కెట్లు లేకుండ ప్రయాణము చేయువారి యెడ చర్యవిషయమై నేడు ఉదయము సెంట్రల్ అడ్వైజరీ కౌన్సిలు ఆఫ్ రైల్వేసులో చర్చజరిగెను. ఇందు విషయమున శాసనము చేయుటను సభవారు వ్యతిరేకముగా నుండిరని తెలియుచున్నది. టిక్కెట్లు లేనివారు రైళ్లలో ప్రయాణముచేయ వీలులేకుండ చేయుటకు అనేక సూచనలు చేయబడెను. మార్చిలో ఢిల్లీయందు జరుగు రైల్వే గావర్నెన్సు అసోసియేషను సభవచ్చు రైల్వే ఏజంట్లతో ముచ్చటించి చర్యగైకొనుటకుగాను తద్విషయమై విచారణ మార్చివరకు వాయిదా వేయబడెను.

నిఖిల మత మహాసభ

వైసభ ఫిబ్రవరినెల ౨౧వ తేది మధ్యాహ్నము ౨గం॥లనుండి కాకినాడ టౌను హాలులో జరిగెను. రావుబహాదర్ కందస్వామిశెట్టిగారు అధ్యక్షతవహించిరి. ప్రార్థనానంతరము సన్మాన సంఘాధ్యక్షుడు దుగ్గిరాల వెంకటసూర్యప్రకాశరావు స్వాగతోపన్యాస మొసగిరి. వారు ఈ మహాసభయొక్క పుట్టుక క్రమమును చెప్పుచు, ౧౯౩౫ ఏప్రిలులో బరంపురములో బ్రహ్మ సమాజీయులు కొందరుచేరి ఆంధ్రరాష్ట్రములో సంవత్సరమున కొకసారియైనను సర్వమతస్థులను సమావేశపరచుట అవసరమని తీర్మానించుకొనిరనిరి. ఈసమావేశముయొక్క ఉద్దేశ్యము వివిధమతముల ఐక్యతను గుర్తించుట ద్వారా వివిధ మతస్థులమధ్య సామరస్యమును స్థాపించుట. ఆతీర్మాన ప్రకారము ఇపుడీసభ ఆంధ్ర బ్రహ్మసమాజముయొక్క ఆదరణలో జరుగుచున్నది. ఈచిన్న బీజము యూపద్యారత దేశములోనుండు నిఖిల మతముల సమావేశరూపమున వికాసమునొందుగాక అని ప్రస్తుత సభా సమావేశముల ఆశయము.

స్వాగతోపన్యాసానంతరము సి. వి. కృష్ణస్వామి అయ్యరు ["భారతధర్మ" సంపాదకుడు]గారు ప్రారంభోపన్యాసమొసంగిరి. తర్వాత సభావిజయమునుకోరుచు సర్ యస్. రాధాకృష్ణ, బాబూరామానంద ఛటర్జీ, స్వామిజిన్నులేశ్వరానంద, జేమ్సుకజిన్సు, జార్జి యస్. అరుండేలు, వ్యాపతి సుబ్బారావు పంతులు మున్నగువారలు పంపిన సందేశములు కార్యదర్శియగు నేలటూరికంటి యోగానందరావు గారు చదివిరి. పిమ్మట అధ్యక్షోపన్యాసము చదువబడెను.

ఇంతవరకును ఉపన్యసించినవారందరు మతములన్నిటిలోను మూలసిద్ధాంతములు ఒకటేయనియు, బాహ్యాచార వ్యవహారములుమాత్రమే భిన్నములనియు, అట్టిభేదములనుదాటి మూలసిద్ధాంతములను తెలిసికొని ఆచరణలో నుంచినపుడు సర్వమతసామరస్యము సిద్ధించుననియు చెప్పియుండిరి. కాని రాజమండ్రిలో గవర్నమెంటు ఆర్ట్సుకాలేజి ప్రిన్సిపాలుఅగుడి ఎస్. శర్మగారు మూలాధారములనుండి బాహ్యాచార సంప్రదాయములను తొలగించివేయుట ఆత్మను దేహమునుండి వేరుచేసినట్లుండుననియు, హిందువుల వైదిక కర్మకాండ ఊకగా కనిపించవచ్చునుగాని ఊకయే విత్తనముయొక్క ప్రాణమును సంరక్షించుచున్నదనియు చెప్పిరి. పిమ్మట ఇదివరలో ఇంగ్లాండులో నాస్తికస్వాభిష్టమతమునుండి క్యాథలిక మతమునకును పిమ్మట థియాసాఫికల్ మతమునకునుమారి, అదియుతృప్తిలేక ఇపుడు తోటపల్లి కొండమీదనుండు ఓంకారస్వామివారి ఆశ్రమములో జ్ఞానసంపాదన చేయుచున్న రెవరెండ్ ఆర్థర్ ఇ. మాసీగారు ఉపన్యసించిరి. ఆఖరున "మతముల ఏకత్వము, సమ్మేళనము" అను విషయమును గురించు నవాబు సర్ అమీన్‌జంగ్ బహాదర్‌గారు వ్రాసి పంపిన ఉపన్యాసము యం.ఏ. ఖయూంగారిచే చదువబడినపిమ్మట సభ ఉ౧గం॥లకు చాలింపబడెను.

ఫోటోను చూచి జోస్యము చెప్పగల సమర్థుడు

గుంటూరునకు ఇటీవల ఉత్తర మలబారులో కన్ననూరు వాస్తవ్యుడగు పి. ఆనందపండితుడను నొకడు వచ్చియుండెను. అనేక జనులనాకర్షించెను. వారు ఒకరిఫోటోచూచి అతనిభూతభవిష్యద్వర్తమానములను జోస్యము చెప్పిరి. ఇంతేగాక వీరికి వైద్యమునందును ప్రావీణ్యమున్నది. ఎవడి శరీరస్థితినిగాని రూపండేమడు అతడు తొడుగుకొనిన చొక్కానుగాని, రుమాలునుగాని వాసనచూచి గ్రహించి, జబ్బును నిర్ధారణ చేయగలరట. జబ్బుకు తగిన చికిత్సనుగూడ చెప్పగలరట. వారును మరల స్వదేశమునకుపోయెనని ఫిబ్రవరి ౧౨వ తేది నాడు ఒక విలేఖరి ఆంధ్రపత్రికకు వ్రాసెను.

ఆస్తిలో స్త్రీలకు పురుషులతో సమభాగ మీయరాదు

సర్ వేప రామేశంగారి అభిప్రాయము

సగోత్ర వివాహమునకు ఆటంకము తొలగించవలెను

మదరాసు ఫిబ్రవరి ౨౫

మదరాసు హైకోర్టు న్యాయమూర్తిగానుండి ఇప్పుడు ఉద్యోగ విరమణము పొందియున్న సర్ వేప రామేశంగారు గడచిన సోమవారము మదరాసు లా కాలేజిలో ఆంధ్రవిద్యార్థి సమాజ సభయొక్క యాజమాన్యమున ఉపన్యసించుచు ప్రస్తుతము హిందూ సంఘమునందు ఆందోళింపబడుచున్న హిందూ ధర్మశాస్త్ర సంస్కరణ సమస్యలను గురించి కొన్ని విలువగల అభిప్రాయముల నొసగిరి

వారు చర్చించిన విషయములందు మొదటిది స్త్రీలకు తండ్రి కుటుంబము యొక్క ఆస్తిలో భాగమునకు హక్కు నొసగవలెనను ఘోషకు ఖండనవాదము ' స్త్రీలకును, పురుషులకును గూడ సమానమునైన దాయాధికారము నొసంగు శాసనమొకటి మైసూరు ప్రభుత్వమువారిచే ఇటీవలనే చేయబడినది ఆశాసనము ననుసరించియే ఇప్పుడొక చట్టము భారత శాసన సభలో ప్రతిపాదింపబడినది చట్టము శాసనమగుట హిందువులకు గొప్ప అరిష్టము

దీనిలోని లోపమేమనగా, ఇది పుత్రులకును పుత్రికలకును, వితంతువులగు కోడండ్రకును తల్లికిని, ముత్తవతల్లికిని కుటుంబముయొక్క ఆస్తిలో సమాన దాయాధికారము నొసగుచున్నది ఏర్పాటు వాస్తవముగ నామోదించదగినదిగా చూపుటకు కాదు ఆస్తిలో చెక్క చీలికలేర్పడి ఒక్కొక్కరికిని అత్యల్పభాగము లభించును ఇప్పటికే వేలకొలది లక్షలకొలది చీలికలు, ఖండములు, క్రొత్త ఏర్పాటు ఆ చీలికలలో చీలికలను తెచ్చిపెట్టును మరియొక అంశము గమనించదగినదేమనగా ఇక తమకు సంతానము వృద్ధిజెందునను భయములేని ముసలివారలగు తల్లికి, ముత్తవ్వకుగల ఆస్తి అవశ్యకత ఎక్కువ ఏలననగా వారికుటుంబములు ఇంకను వృద్ధిచెందవలసియున్నవి ఇట్టి సందర్భములో అందరకును సమభాగ మెట్లు చెల్లును ? కొడుకులకు ఇచ్చునంతయే మాడవవంతు కాని సగముగాని చుకూతులకిచ్చిన చాలును ప్రస్తుత విధానమున కుమార్తెలు వారసులుగ నెంచబడుటలేదు దేశమంతయు యీ విషయమున అనుకూలాభిప్రాయము వ్యాపించువరకు వేచియుండవలెను ' అని రామేశంగారు చెప్పిరి

స్త్రీలకు ఆస్తిని అన్యాక్రాంతము చేయుటకు హక్కు నీయరాదనుచు వారు స్త్రీలలో ఎక్కువమంది అక్షరాస్యులు కొరు కొఇట్టి వారి ఆస్తులను నామమునకు తమ బంధువులగు పురుషులపై ఆధారపడియుందురనియు ఇట్టి పురుషులు చాలచోట దుష్టులుగ నుండుట సంభవించుచున్నదనియు అందుచే ఆస్తికి నష్టము కలుగుచున్నదనియు కావున వితంతువులకు అట్టి సంపూర్ణమైన హక్కు నొసగరాదనియు చెప్పిరి పురుషులు ఆస్తులను సరిగా పాలించుకొనగలరా అనుసవాలుకు జవాబిచ్చుచు వారు పాలించుకొనజాలకున్నను వారలకా హక్కు అనాదిసిద్ధమైనదనియు దానిని ఈ ఇరువదవ శతాబ్దమున తొలగింప జాలమనియు చెప్పిరి

తుదకు ఈ విషయము ముగించుచు "జాతి సమస్యను వారసత్వ సమస్యను రెంటిని కలిపి సమగ్రముగా నాలోచించి మార్పులను సూచించవలెను ఇందుకుగాను మితాక్షర న్యాయము ననుసరించు ప్రముఖులగు న్యాయవాదుల సంఘము నొకదానిని నియోజించి అందువారసత్వ ప్రసక్తికను ఎట్టి సంశయములకు అవకాశము వదలబడకుండ, తయారుచేయించవలెను వారసత్వమును నిర్ణయించుటలో అస్తి చిన్నచిన్న ముక్కలుగా కాకుండునట్లు చూడవలెను " అనిరి

వివాహ పద్ధతి సంస్కరణను గురించి చెప్పుచు సగోత్రకులయందును సప్రవరులయందును అంతర్వివాహములకు గల నిషేధము నిరర్థకమయ్యెననిరి కనుక ఆ నిషేధమును తొలగించి అట్టి వివాహముల ననుమతింపవలెననిరి అని ఆంధ్రపత్రికలో వ్రాయబడినది

కల్లుత్రాగితే?

ఐదురూపాయీల జురుమాన

ఖాజీసాహెబుగారి ఆజ్ఞ

(స్వవి)

కొవ్వూరు తేదీ ౧౫-౫-౪౫ ఫసలీ మహబూబు నగరములో చేరిన ఇచటి మహమ్మదీయులు అందరికిని కల్లుత్రాగు అలవాటుగలవారే గాని ప్రస్తుతము మతశాసన రక్షకుడగు" ఖాజీసాహెబుగారు అందరితో కల్లు త్రాగకుండ ప్రమాణము చేయించినారు ఎవరైన త్రాగినట్లు ఋజువైతే ఐదు రూపాయీలు చెల్లించవలెనని ఆజ్ఞాపించినారు

జాతిసమితికి ఇండియా ఇచ్చు చందా

ప్రతి ఒకనినుండి ౧౫ సం॥లకు ఒక అణా

పల్లుగారి బ్రాడుకాస్టు ఉపన్యాసము

ఢిల్లి ఫిబ్రవరి ౨౩ —

జాతిసమితి కార్యాలయప్రతినిధి యగు పెల్లుగారు ప్రస్తుతము ఇండియాలో సంచారము చేయుచు, నిన్నరాత్రి ఒసంగిన బ్రాడుకాస్టు ఉపన్యాసమునందు యిట్లు చెలిపిరి —

జాతి సమితికి ఇండియా చాల చందా నొసంగుచున్నది అది లెక్క చూచినచో, ఇండియా జనసంఖ్యనుబట్టి తలకు ౧౫ సం॥లకు ఒక అణా చొప్పున యగును సమితికివచ్చు చందాలలో అన్నిటికన్న తక్కువ యిదియే భారతీయుల అభిప్రాయములు తెలిపినచో జనీవాకు అందజేయుదునని పెల్లుగారు చెలిపిరి

రష్యాకు పార్లమెంటు పరిపాలనపద్ధతి

ఇంగ్లాండు దేశ పద్ధతియైన పార్లమెంటు పరిపాలనపద్ధతి (పార్లమెంటరీ సిస్టం) పద్ధతిపోయి పార్లమెంటు పరిపాలనపద్ధతి రానున్నది ఆవిధముగా తీర్మానము చేసికొనిరి పార్లమెంటు పద్ధతి అనగా దేశములో రెండుమూడు రాజకీయపక్షములు స్పష్టముగ ఏర్పడియున్నపుడు అందు అత్యధిక సంఖ్యాక సభ్యులు ఏపక్షమువారగుదురో పార్లమెంటులో ముందుగా వారినుండి మంత్రులు ఎన్నుకొనబడి, రాజ్యపాలననిర్వహింతురు ప్రస్తుతము రష్యాలో సోవియటుపక్షమని ఒకపక్షమున్నది ఇదిసూచించు శాసనములనే ప్రభుత్వసంఘము చేయుచుండెడిది ప్రజాప్రతినిధులచే [నేరుగాకాక ప్రతినిధిప్రతినిధులద్వారా ఎన్నుకొనబడినవారు] ఏర్పడినశాసనసభ నామమాత్రమై యుండును అసలు శాసనములను చేయునది కార్యనిర్వాహకవర్గమే

చిత్తూరు జిల్లా బోర్డు

తెనుగులో కార్యక్రమము జరుప తీర్మానించుట

కట్టమంచి రామలింగారెడ్డిగారి అధ్యక్షతన మొదటిమార్పు

జిల్లాబోర్డు ప్రొసీడింగ్సు అనగా మినిట్సును తెనుగు భాషలోనే జరుపవలసినదని ఉపపాదించిన తీర్మానమును మ॥ రా॥ రా॥ శ్రీ టి. యన్. రామకృష్ణారెడ్డిగారు ఒకవిధముగ నెదిరించిరి సాధ్యమైనంతవరకు తెనుగుభాషలోనే వ్రాయవచ్చునని తెలిపిరి ఈ ప్రకారము అంగీకరింపబడినది

ఆంధ్రులకు

౭౦ లక్షల నైజాం
రాష్ట్రాంధ్రుల అభిప్రాయ
ప్రకటనకు సాధనము
గోలకొండ పత్రిక
వారము

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desaand the only Telugu Newspaper for H.E.H. The Nizam's Dominions.

పత్రికలకు

నైజ రాష్ట్ర జిల్లాలలోని ఆంధ్రుల అభివృద్ధికి సాధనము? గోలకొండ పత్రికలో ప్రకటనము.

Vol. 10. | Monday 2—3—1936 | No. 82

విలియం ఆర్

వ్యాసకర్త

నండూరి వేంకట కృష్ణమాచార్యులుగారు బి. ఏ.

ఐర్లండు దేశ స్వాతంత్ర్యమునకై కృషి చేసిన వీరులలో విలియం ఆర్ ఒకడు. ఈ వ్యాసమున అతని కృషి వర్ణింప బడుచున్నది.

"విలియం ఆర్" తన మాతృదేశమగు ఐర్లాండు స్వాతంత్ర్యమును కాంక్షించినందులకు ప్రాణము గోల్పోయెను. సంయుక్త ఐరిషు సమితివారు బ్రిటిషు సామ్రాజ్య కాంక్ష (Imperialism) కర్పించిన మొదటి బలియీతడే.

౧౭౯౭ వ సంవత్సరము అక్టోబరు ౧౪ వ తేదీన కారిక్ ఫెర్గసు గ్రామమునందు యీతడు ఉరిదీయబడెను.

విలియమ్ ఆర్ యాంట్రిము జిల్లాలోని ఫర్రాన్షేను గ్రామవాసియగు నొక కృషీవలుని పుత్రుడు. కుటుంబము మంచిస్థితిలో నుండుటవల్ల విలియమునకు విద్యాలాభము కలిగెను. దాని నాతడు దేశసేవకుపయోగించి పద్యనియోగము గావించెను. అతని బాల్యావస్థనుగురించి మన కంతగా తెలియదు. కాని వయస్సువచ్చిన తరువాత సంయుక్త ఐరిషుసమితిలో సభ్యుడుగా చేరెను. ఉత్తర ఐర్లండు దేశప్రజలలో మంచి పలుకుబడి సంపాదించెను. అతని శీలము, నీతి, నిర్మోహము, భావోద్దేశ్యములు తోడి వారి హృదయాలను స్వాధీనపరచుకొన్నవి. అతని పొడవు ఆరు అడుగుల రెండు అంగుళములు. మంచి అంగసౌష్ఠవము గలిగి అవయవస్ఫురణతో విరాజిల్లుచు చూడదగిన విగ్రహము. అతని ముఖము చూచిన ప్రతివానికి నాతడు కుచ్చితము గాని, దాపరికము గాని, హృదయ భీరుత్వము గాని లేనివాడని నమ్మకము తోచును. అతడెల్లప్పుడు పరిశుభ్రమైన తగినయుడుపులనే ధరించుచుండెడివాడు. అతని దుస్తులలో నెల్ల అనుపచ్ఛని "నెక్టయి" గుర్తింపదగినది. అతడు తుదిలో నున్నప్పుడుకూడ దానినే ధరించెను.

సంయుక్త ఐర్లండు సమితి దినదినాభివృద్ధి నందుటచూచి బ్రిటిషు ప్రభుత్వము ఓర్వలేక తత్సంఘమును నశింపజేయుట కుపక్రమించినది. సమితిలో చేరుటకు ముందు ప్రతివాడును చేయవలసిన ప్రమాణమొకటి కలదు. ఈ స్వాతంత్ర్య విద్రోహులు ఆ ప్రమాణము నెవ్వరూ చేయగూడదనియు, ఇతరులకు దీక్ష నీయకూడదనియు, శాసనము చేసిరి. శాసనధిక్కారమొనర్చిన వారికి మరణశిక్షయే శరణ్యము. అమానుషమైన ఈ చట్టానికి బలియగుటకు తగిన ఐర్లండు దేశసేవకుని గాలిగాలించ దొడగిరి. తుదకు ఉత్తర ఐర్లండులోని జాతీయవాదుల నాయకుడగు ఆర్ పైవారి దృష్టిపడెను. "విట్" అను సైనికుని అయిరిషుసమితి సభ్యునిగా చేర్చుకొని ప్రమాణము చేయించినట్లు నేరము మోపబడినది. కారిక్ ఫెర్గసు పట్టణమునందే విచారింపబడి ఆర్ శిక్షింపబడ్డాడు. ఐర్లండులోని బ్రిటిషు న్యాయస్థానములలోని విచారణల చరిత్రలనన్నింటిని కలుషకాగడాలతో గాలించినను మించిన అసాధారణ విచారణ ఇంకొకటి దొరకదు. విట్టిచేత ప్రమాణము చేయించినది విఖ్యాతపురుషుడును సమితిసభ్యులలో నొకడును అగు విలియం మెక్కీ వీరుడని యిప్పుడందరికీ తెలిసిపోయింది. బలవత్తరమగు సాక్ష్యము విలియం ఆర్ (నేరము నిర్వికపోయినను) నేరస్థుడని నిరూపించుటచే ప్రభుత్వము [illegible] అతని శిక్షించినది. ఒక్క దేశాభిమానియును ప్రమాణము చేసిన విట్టు సినిమ డేల్ [illegible] చేయ? [illegible] వాదమును వినిన [illegible] [illegible]

ప్రభుత్వముచే ఆయనమరణము నిశ్చయింపబడినది. వారి కృత్యాలలో వాకి ఐర్లండు దేశస్థులు కూడ తోడ్పడిరి. సాయంత్రము ఆరుగంటలకు జ్యూరీసభ్యులు నేరము విషయమై ఆలోచించుటానికి లోనికేగిరి. లోపలగదిలో జరిగిన విషయములు జ్యూరీసభ్యులే తరువాత నిశ్వరసాక్షిగ నిచ్చిన వాఙ్మూలములందు వర్ణించిరి. బ్రిటిషు అధికారులు వారికి భోజనపానాదులను నేర్పాటుచేసిరి. నిషా దావకములగు బ్రాండీ మైనుబుడ్లను వెనుకొడకుండబెట్టిరి. త్రాగుట కుపూర్వము జూరీసభ్యులును, వారి నాయకుడగు అలగ్జాండరు కాంప్బెను ఆరు నేరస్థుడు కాడనియే చెప్పుటకు నిశ్చయించిరి. గాని బుడ్లు ఖాళీ అయిన తరువాత కథ అడ్డం తిరిగింది. వారి నిశ్చయభావాలు నీటగలిశాయి దానికి తోడు బ్రిటిషు అధికారుల బెదరింపులు మిగిలినపనిని పూర్తి చేసినవి. తోడివారలు కాంప్బెల్ను ప్రభుత్వాధికారులు చెప్పినట్లు వినినయెడల నాతడు నాశనమైపోవుననియు, దమ్మిడీకి గతిలేకుండా పోవుననియు, భయపెట్టమొదలిడిరి. ఆరు నేరస్థుడని చెప్పుటకంగీకరించని యితరులకుకూడ ఆదే గతి సంభవించింది.

ఉదయము ఆరుగంటలకు మత్తుచే వొళ్లు తెలియని స్థితిలో జూరీ సభ్యులందరు కోర్టులోనికి వచ్చి విలియం ఆరు నేరస్థుడని నిశ్చయం చేశారు. దానితోపాటు నేరస్థునిపై దయచూపించవలయుననికూడ న్యాయాధిపతికి మనవి చేశారు. మరునాడు ఆరుకు మరణశిక్ష విధింపబడింది. న్యాయాధిపతి యెల్లెన్బరో ప్రభువు శిక్ష చెప్పి కన్నీరు కార్చ మొదలు పెట్టాడు. జ్యూరీసభ్యులందరు తప్ప త్రాగి మత్తెక్కి వున్నారు, అందుచేత మరణశిక్ష అపుదేయవలసినదని అనేక ప్రార్థనలు ఉన్నత న్యాయాధిపతులకు విన్నపము పంపెను. కాని వారెవ్వరును లక్ష్యపెట్టలేదు. జూరీసభ్యులు దోషియని నిర్ణయించిన పిమ్మట విలియం ఆర్ యీ క్రింది విధముగా చెప్పెను.

మిత్రులారా! నా దేశీయులారా! నాకును ప్పుడిప్పుడు ఉరిశిక్ష విధింపబడినది. దీనికి పన్నెండుగురు పెద్దమనుష్యులు నన్ను దోషియని నిర్ణయించుటయే కారణము. కాని యీ పెద్దమనుష్యులందరు మలమత్తులై దాలు. పాటింపకుండను పక్షపాతరహితముగను నన్ను కాపాడవలసినవారు. వీరిట్లు ఎన్ను కొనబడినది లేనిది నిర్ణయించుభారము నా సభ్యులమీదను, నా దేశముమీదను వదలెదను. కాలంతరమున తమ ధర్మమును నెరవేర్చిరో వారికే మొదట పరమేశ్వరుడనుగ్రహించుగాక. నన్ను దోషియని నిర్ణయించుభారమువారిపై వదలుచున్నాను. [illegible] జూరీసభ్యు [illegible]

రుపార పాటుపడినచో వారిని కరుణింపుమని నేను పరమేశ్వరుని ప్రార్థించెదను. నాకు శిక్ష విధించుచు న్యాయాధిపతి మానవసహజమగు కన్నీరు కార్చెను. కాని నా జీవితమును త్వరలో ముగించివేయుటకే ప్రమాణము చేసిన చండాలుడగు నా ప్రభుత్వము గూడ దానిని న్యాయాధిపతి పాగడుట సమంజసముగా నున్నదో, లేదో శాంతముగా, ఒంటరిగా నున్నప్పుడు ఆ న్యాయాధిపతియే నిర్ణయించుకొనును గాక! ఆరంభముననే ఆ ప్రభుత్వ సాక్షి నాపై నేరము మోపుటకు ఒట్టుపెట్టుకొనెనని మాత్రము చెప్పగలను.

ఏశాసనములు నాకు బాధాకరములుగ పరిణమించినవో, అట్టి శాసననిర్మాతలును, వాటి నమలులో పెట్టువారును తమ హైనిక చర్యలవల్ల తమ భావోత్కృష్టతను లోకానికి తెలుపుదురు గాక! అశాసనములబట్టి చూచిన నేను రాజద్రోహిని అయ్యుండవచ్చు. దుర్మార్గుడను కాను. నేనల్లెన్నటికిని కాను నా అంతరాత్మ చెప్పుచున్నది

నేను దోపిడిగాడననియు, హంతకుడననియు వారు చెప్పుచున్నారు కాని సుఖజీవితమును గడుపుటకు నాకున్న అవకాశము — ఆస్తి—శక్తి—పైమాటలు అసత్యములని చాటును. నా దేశమును ప్రేమించి దానికష్టనష్టములను తెలిసి దుర్భర బాధలకు పాల్పడుచున్న కర్షక లక్ష్మీ పుత్రుల బాధలను చెరిగి వారితోను, ఆ ప్రాంత సోదరులతోను కలసి, సక్రమమగు న్యాయమగు పద్ధతులవల్ల బాధానివారణకై పాటుపడుటయే మహాపాతకమైనచో నేను పాపినే నాతరఫు న్యాయవాది (వారి క్రమము నేనెంతయు కృతజ్ఞుడను,) నన్ను పితూరీదారునివలెను రాజద్రోహమొనర్చినందులకై విచారింపవలసినదని విజ్ఞాపనము చేయుము ప్రభుత్వమంగీకరింపవలసిఉన్నచో నా చర్యలను పూర్తిగ సమర్థించుకొనుటకు నాకవకాశముండి యుండును. నా భావములు కూడ ప్రజలకు తెలిసియుండును. కాని అది అంగీకరింపబడలేదు జరిగినదానికి నేను యిప్పుడు తలయొగ్గవలసినదే

నా హృదయమును చూరగొని వివాహమాడనున్న పతివ్రతాతిలకమైన నాకిట్టిదశ కలుగకలిగిన దుఃఖము శోకమూర్తియై కోపముతో పిరితో వున్న నా ప్రేయసి రక్షించుభారము ఉదారులగు నా దేశీయులదే నాకున్న సంబంధ మునకు [illegible] గల నావారలను విదేశాల్లో [illegible] గాక [illegible] [illegible]

నేనుకోరదగు నా మానసమును హరించుచేదాని ముఖ్యోద్దేశము. అది నిరాధారమగు అపవాద. పూజ్యుడగు విలియం క్రాస్టో, జిల్లాధికారులు నన్ను నేరము ఒప్పుకొమ్మని కోరిరి, ప్రార్థించిరి. కాని వారి సలహాను నేను మొదటనే తిరస్కరించితిని నేరస్థుడనని నాకుతోచినయెడల స్వయముగానే వొప్పుకొనియుండును. దానికి విరుద్ధంగా నా నిర్దోషత్వమునకు నేను గర్వించుచున్నాను.

నా దేశవాసులందరు నన్ను మరువరనియే నమ్ముచున్నాను. వారందరియెడల శ్రద్ధాసక్తులు కలిగియే నేను వడచితిని. ఆ ఐర్లండు దేశమందు వారు ప్రవర్తించుదురుగాక! ఇదియే నా తుదికోరిక. నే నే యుద్యమానికై మరణించుచున్నానో ఆ ఉద్యమవిజయాన్ని కలనైన శంకించను. దుర్బలమగు నా స్వభావమువల్ల నేనెట్టి పాపములు చేసియున్నచో వాటినన్నిటిని భగవంతుడు క్షమించునను ఆశతో సమస్తమానవ కల్యాణమును గోరుచు, శాంతహృదయముతో నేను మరణించుచున్నాను.

ఆరుకు మరణశిక్ష విధింపబడిన మరుక్షణమునుండే దానికి కారణభూతులైన వారందరి యంతరాత్మలు బాధింపదొడగెను. పిమ్మట పిచ్చియెత్తి ఆత్మహత్య గావించుకొనిన విట్టియను సాక్షి తాను తప్పుడు సాక్ష్యము చెప్పితినని ఒక జిల్లా యధికారిముందర వ్రాసియిచ్చెను.

ఇద్దరు జూరీసభ్యులు త్రాగి ఒళ్లు తెలియనప్పుడు విలియం ఆరు నేరస్థుడని నిర్ణయము తెల్పినట్లు చేయబడితిమనిరి. మరియిద్దరు భయమువల్లను, బెదరింపులవల్లను తాము మిగిలిన సభ్యులతో నేకీభవించినట్లు గావింక? డితిమనీ ప్రమాణాలు చేశారు

ఈ సభ్యుల వాఙ్మూలము లన్నియు బ్రిటిషు రాజప్రతినిధియగు లెఫివార్డు ప్రభువునకు పంపబడెను కాని ఆయన చెవినిడలేదు ప్రజలను హత్యచేయుట దేశనాశనము చేయుట ఐర్లండులో బ్రిటిషు ప్రభుత్వవిధానము ముఖ్యోద్దేశ్యములని తెలుపుటకు చీకటికొట్టులో నుండి అరుపలికెను

న్యాయము చేటకానిపనిలో చిక్కినది. అమానుషమని కాని అన్యాయమని కాని, చెప్పినవారెట్లు కాని చెవికెక్కదా!

ఇదివరలో చెప్పినట్లు ఆరు కారిక్ ఫెర్గస్ పట్టణంలో ౧౪ వ తేదీని ఉరితీయబడెను, పట్టణవాసులు ప్రభుత్వచర్యల ఖండించుటకును, ఉరితీయబడుచున్న [illegible] గల సానుభూతిని, గౌరవమును తెల్పుటకును, ఉరితీయుటకు నిశ్చయించిన రోజున అన్ని [illegible] గొప్పలను షట్టణాన్ని విడి వెడలిపోయిరి.

ఆరు యొక్క హత్య ఐర్లండు దేశవాసుల ఆగ్రహావేశములచేసి పెంచినది. జాతీయ పత్రికలు నిప్పులు గ్రక్కినవి

[illegible] బాలసంవత్సరాలలోనే సంయుక్త ఐరిషు సమితికి 'అరు జ్ఞాపకమునుంచుకో' [illegible] నినాదముగా యుండెడిది. అనేక దేశము నలుదిక్కుల విలియం ఆర్ యొక్క మరణాన్ని [illegible] [illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy.